


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ప్రకాశం | బాపట్ల
శనివారం 15 ఫిబ్రవరి 2025 | పేజీలు 8



## హెర్బల్ సోప్స్, కాస్మోటిక్స్‌పై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: సీవా ఫౌండేషన్, హబ్సిగూడ హైదరా బాద్, లక్ష్మి సోము, బ్లిస్ బ్లూమ్ హెర్బల్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిను లకు హెర్బల్ సబ్బు, లిప్ట్ కేర్ కాస్మోటిక్స్ తయారీ పై విద్యార్థినిలకు వారం రోజులు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్, లక్ష్మీ సోము, పారా జ్యోతి, డాక్టర్ లావణ్య చేతుల మీదుగా శిక్షణ పొందిన విద్యార్థినులకు శుక్రవారము సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. నాగమణి, సిపిడిసి సభ్యులు డాక్టర్ పి.సి సాయిబాబు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను అభివృద్ధి పథంలో నడిపించాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు పోషణతో పాటు ఆటపాటలతో విద్యను బోధిస్తూ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు రప్పించాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని గన్నవరపు విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం కొల్లూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పోషణభి పడాయి భి అనే అంశాలపై అంగన్వాడి కార్యకర్తలకు వివరించారు.

## మహాశివరాత్రికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం: అశోక్‌కుమార్



చెరుకుపల్లి (అమృతలూరు), మేజర్‌న్యూస్: శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాళ్ల మహాశివరాత్రికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణధికారి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం దేవస్థానం ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ గోవాడ గ్రామంలో వెం చేసియున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి మహాశివ రాత్రి సందర్భంగా స్వామివారిని దర్శనం కోసం వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు, పొంగల్లు చేసుకునేందుకు వీలుగా పొయ్యిలు, దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం చలవ పందిళ్లు, గుడి చుట్టూ ప్రదక్షిణ చేయటానికి వీలుగా రహదారి నిర్మాణం లాంటి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రెవెన్యూ, హెల్త్, ఎలక్ట్రికల్, పోలీస్, పంచాయితీ సిబ్బంది సహకారంతో ఆలయ అధికారులు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తాం: ఎస్పై



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వాహ నదారులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్కు పై ప్రత్యేక దృష్టి పెడతామని ఎస్సై టి అనిల్ కుమా ర్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెరుకుపల్లి, గుళ్ళపల్లి గ్రామాలలో నుండి నేషనల్ హైవే రహదారి నిర్మించారు. గ్రామాలలోని ప్రజలకు హైవే నిబంధనలు తెలియక పోవడంతో తర చూ కొన్ని ప్రాంతాలలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు నివారణ పై మండలంలో పల్లె నిద్ర కార్య క్రమంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అని ఆయ న తెలిపారు. హైవే రోడ్‌లో, తెనాలి రోడ్‌లో షాపులు ముందు ఉన్నటువంటి పూల బళ్ళు, టిఫిన్ బళ్ళు, రోడ్డు పక్కన ఉన్న తాడిచెట్లు మొదలైన వాటిని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెడతామని ఆయన తెలిపారు. ఈనెల 26వ తేదీన జరిగే మహాశివరాత్రి కు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తాం అని అన్నారు.

# చిరస్మరణీయులు దామోదరం సంజీవయ్య: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: దామోదరం సంజీవయ్య సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంజీవయ్య 1960 జనవరి 11న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యా రన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గొప్ప సంఘటన అని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రిగా సంజీవయ్య రాష్ట్ర అభి వృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ , బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ లేక ఎండుతున్న పైర్లు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బెల్లంకొండవారి పాలెం గ్రామంలో గత మూడు నెలల క్రితం ట్రాన్సఫరాలు రాగి తీగ చోరీకి గురి కావడం జరిగింది గ్రామ ప్రజలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. కేసు నెంబర్ 136 చోరీ గురైన ట్రాన్ఫారం స్థానంలో కొత్త ట్రాన్సఫరాలు మంజూరు కోసం రైతులు గత మూడు నెలల నుంచి మండల విద్యుత్ అధికారులు చుట్టూ తిరుగుతూ ఉన్నారు. అధికారులు మాత్రం తమకేమీ తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జిల్లా విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించి మంజూరైన నూతన ట్రాన్ఫర్ త్వరగా బిగించి పైర్లను కాపాడాలని బెల్లంకొండవారి పాలెం గ్రామ ప్రజలు రైతులు అధికారులను కోరుతున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవ చూపి రైట్కతులు ఆదుకోవాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పిటిసి కస్తూరిరెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరులో ఉండేల రామిరెడ్డి, రత్తమ్మల కుమారుడు ఉండేల వెంకటేశ్వర రెడ్డి వివాహం శుక్రవారం జరిగింది. వివాహ వేడుకలో జడ్పిటీసి సభ్యులు, వైసీపి నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, నారాయణ రెడ్డి, ఈర్ల శ్రీను, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, మడతల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కదిరిని పరామర్శించిన ఎపిటీఎఫ్ నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును మండల ఎపిటీఎఫ్ నాయకులు శుక్రవారం శీలంవారిపల్లె క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కదిరి పెద్దల్లుడు అకాలమరణం బాధాకరమని సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం విద్యారంగం అభివృద్ధికి ఎపిటీఎఫ్ సంఘం బలోపేతానికి తమసహకారం అందించాలని తెలిపి మండలంలో పాఠశాలల విలీన ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని ఎమ్మెల్యేగా ఉన్నపుడు నియోజకవర్గ అభివృద్ధికి చేసినకృషి చారిత్రాత్మకమని అదేవిధంగా శీలంవారిపల్లెలో జూనియర్ కళాశాల ఏర్పాటుతో ఆర్థికస్థోమత లేక చదువు మానుకున్న పిల్లలకు ఉచితంగా స్వంతఖర్చుతో అన్నివసతులు కల్పించడం గొప్పవిషయమని తెలిపి పలువిషయాలు చర్చించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావును కలిసినవారిలో ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, తోట శ్రీనివాసులు, జె.యస్.ఆనంద్ బాబు, జి.రామకృష్ణ, డి.సుబ్బారాయుడు, అహ్మద్, సీఆర్పీ సతీష్, పలువురు ఉన్నారు.

## పుల్వామా దాడి ఆరవ బ్లాక్‌డే




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించిన మాజీ సైనికులు. 2019 ఫిబ్రవరి 14 వ తేదీన జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన 40 మంది వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ బాపట్ల పట్టణంలో బ్లాక్ డే సందర్భంగా బాపట్ల జిల్లా మాజీ సైనికులు ర్యాలీ నిర్వహించారు. మాజీ సైనికుడు తాండ్ర మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పుల్వామా అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఉంది అని తెలియజేశారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సెక్రటరీ షేక్ కరిమిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ వి కృష్ణా రావు, వల్లూరి భావన్నారాయణ, కే ఆంజనేయులు, పి రాధా కృష్ణ మూర్తి, రుక్మాధరరావు, బసివి రెడ్డి, పీతా సారథి మొదలగువారు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షులు పదవీ ప్రమాణ స్వీకరణ మహోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్ : నూతన బీజేపీ జిల్లా అధ్యక్షులు గా .సెగ్గం శ్రీనివాసరావు నూతన పదవి మహోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథిలు గా కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్ జీ విశాఖ ఉక్కు కర్మగార అభివృద్ధికి నిధులు చేయించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో గిద్దలూరు బిజెపి నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి,బిజెపి సీనియర్ మహిళా నాయకురాలు పిడతల సరస్వతి ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా గిద్దలూరు టౌన్ ఓబీసీ అధ్యక్షుడు కొప్పుల నరసింహులు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: పట్టభద్రుల ఎన్నికల బరిలో నిలబడిన గుంటూరు, కృష్ణ జిల్లాల ఉమ్మడి అభ్యర్థి కె.ఎస్. లక్ష్మణరావును గెలిపించాలని శుక్రవారం కొల్లూరులో సీపీఎం నాయకులు ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ప్రజా సంఘాల నాయకులు బోనిగల సుబ్బారావు మాట్లాడుతూ. కొల్లూరులోని బస్టాండ్ సెంటర్లో షాపు షాపునకు తిరిగి కె.ఎస్ లక్ష్మణరావును గెలిపించాలన్నారు.

## విద్యార్థుల కంటిచూపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి




తాళ్ళురు, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు చిన్నారులను గమనిస్తూ వారి కంటి చూపు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఒంగోలు మోడరన్ ఐ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ ఎం వెంకట రమణా రెడ్డి అన్నారు. తాళ్లూరు ఎబీసీ హైస్కూల్లో శుక్రవారం ఒంగోలు మోడరన్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు వెంకట రమణా రెడ్డి, డాక్టర్ డి అర్పణ షాషర్ ఆధ్వర్యంలో 619మందికి కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న 54 మందిని గుర్తించారు. పాఠశాల కరస్పాండెంట్ టి శ్రీనివాస రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎం వెంకటేశ్వర రావు, డైరెక్టర్ కె కాలేషా బాబు, పిఆర్ సురేంద్ర, టెక్నిషియన్ కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనివాసరావుకు అండగా టిడిపి శ్రేణులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరుగ్రామం లో ఇటీవల అగ్నిప్రమాదం లో యిల్లు కాలిపోయిన బాధితుడు లుక్కా శ్రీనివాసరావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు అండగా నిలిచాయి.గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు,వస్త్రాలు,స్టీలు సామానులు శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా పుణ్యశ్రీనివాసరావు మాట్లాడుతూ ఆపన్నులను ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బొజ్జ రవి,ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ,వమిడిముక్కల సాంబయ్య,కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, గొట్టిపాటి కృష్ణారావు,పోతార్లంక రాజేష్,కేతావత్ రమేష్,సుంకర కోటేశ్వరరావు తదితర నాయకులు,కార్యకర్తలు లుక్కా శ్రీనివాసరావు కుటుంబాన్ని కలిసి ప్రభుత్వం ద్వారా అన్నివిధాల ఆదుకుంటామని అభయం యిచ్చారు.





# దామోదరం సంజీవయ్య జీవితం ఆదర్శనీయం

**ఘనంగా 105వ జయంతి వేడుకలు**

**ఘన నివాళులర్పించిన మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా, దళిత నేతలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్:మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. సంజీవయ్య 105వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి కలెక్టర్ ఏ.తీమీమ్ అన్సారియా, మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్, పలు సంఘాల నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదరికంలో పుట్టినప్పటికి ఉన్నత చదువులు, ఉన్నత వ్యక్తిత్వంతో ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వంటి ఎన్నో పదవులను అధిష్టించిన వ్యక్తి సంజీవయ్య అన్నారు. ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఆయన ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, ఐసిడిఎస్ హేనా సుజన్, మైనార్టి కార్పొరేషన్ ధనలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఈడి అర్చన, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, ఏపిఎస్‌డబ్ల్యుఆర్‌ఈఐఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ జయ, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్ర, బిళ్ళా చెన్నయ్య, దారా అంజయ్య, యదాల బుజ్జి, కాకుమాను రవి, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మార్చిలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు రుణాలు



**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ బిల్లులు కూడా క్లియరెన్స్**

**దళిత నేత నీలంతో మంత్రి డాక్టర్ స్వామి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు రుణాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు రిలీఫ్ మార్చిలో ఇస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావుకు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి స్వామితో దళిత నేత నీలం నాగేంద్రరావు ఎస్సీ, ఎస్టీల సమస్యలపై మాట్లాడారు. రాష్ట్రమంతా బీసీలు, ఈబీసీలు రుణాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు ప్రభుత్వం ఇంకా అవకాశం కల్పించలేదన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసుల్లో బాధితులకు రిలీఫ్ సక్రమంగా ఇవ్వటం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ రుణాలు ప్రభుత్వం బాధ్యత తీసుకునేలా, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ రిలీఫ్ నిధుల్ని కేంద్ర ప్రభుత్వం చెల్లించేలా ఇప్పటికే మాట్లాడామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్రమంత్రిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన సంజీవయ్య సేవలను గుర్తుంచుకునేలా కూటమి ప్రభుత్వం స్మృతి వనం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, కసుకుర్తి రాజు తదితరులు ఉన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో శ్రీహర్షిణి విద్యార్థుల ప్రభంజనం



జి. ఈశ్వరి BA | ఎస్.కె. హాప్స BBA | జె. ఆదిలక్ష్మి BCA | టి. స్వప్నిక (BCOM) | టి. జయ వర్షిని BSC(MSCS)

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో జరిగిన 5 సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో శ్రీ హర్షిణీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బిఎస్సీ ( బిజెడ్సీ) విభాగంలో ఎస్‌కె ఆశాభాను 863/900 మార్కులతో ప్రథమ స్థానాన్ని, వి.అనూష 854/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని వి.ఆశ్రియా 843/900 మార్కులతో మూడవ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ (బిఎంసీ) విభాగంలో కె. చంద్రిక 856/900 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఎం. ప్రణవి 848/900. మార్కులతో ద్వితీయ స్థానాన్ని, వి.దేవికాసౌమ్య 840/900 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బీఎస్సీ (అగ్రికల్చర్) విభాగంలో కె.సింధుజ 825/900 మార్కులతో ప్రథమ స్థానాన్ని, పి. వెంకటలక్ష్మి తిరుపతమ్మ 821/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బి.సాయిప్రసన్న 808/900 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బిసిఏ విభాగంలో జే. ఆదిలక్ష్మి 840/900 మార్కులతో మొదటి స్థానాన్ని, యు అర్చన 825/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, వి.వెంకటస్వాతి 817/900 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బికాం విభాగంలో వై. స్వప్నిక 636/700 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఎం. కౌసల్య 632/700 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బి. యశోద లక్ష్మి 618/700 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ (టిఎండబ్ల్యు) విభాగంలో జీ. పూజిత 829/900 మార్కులతో మొదటి స్థానాన్ని, జీ.లక్ష్మి 828/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, బిఎస్సీ (ఎంపిసిఎస్) విభాగంలో టి.విజయలక్ష్మి 753/800 మార్కులతో ప్రథమస్థానాన్ని, పి.వైష్ణవి 749/800 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఎస్‌కె అమీనా 746/800 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సీ (ఎంఎస్‌సిఎస్) విభాగంలో టి. జయ వర్షిని 769/800 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఏ. వినీత 765/800 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, జీ.లావణ్య 762/800 మార్కులతో తృతీయస్థానాన్ని సాధించారు.బిఎస్సీ (ఎంసిసిఎస్) విభాగంలో జీ. లోకేశ్వరి 720/ 800 మార్కులతో మొదటి స్థానాన్ని, బిఎస్సీ (ఆక్వా కల్చర్) విభాగంలో డి.సునీల 791/900 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు. జీ.త్రివేణి 789/900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. బిబిఏ విభాగంలో ఎస్‌కె హప్స 519/600, ఐ. నందిని 519/600 మార్కులతో ప్రథమ స్థానాన్ని, పి.సంతోష్ 505/600 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. బిఏ విభాగంలో గ్. ఈశ్వరి 487/600 మార్కులతో ప్రథమ స్థానాన్ని, కేఏపాల్ 486/600 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఎస్‌కే దినేష్ యామిన్ 482/600 మార్కులతో శృతి స్థానాన్ని సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ గోరంట్ల కవిత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, ఏవో యాంకర్ శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## విద్యుత్ రీడర్స్ రాష్ట్ర ప్రథమ మహా సభల పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఈనెల 20వ తేదీన విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగు విద్యుత్ రీడర్స్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదంచేయాలని నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులో మల్లయ్య లింగయ్య భవనంలో మీటర్ రీడర్స్ మహాసభ పోస్టర్‌ను ఏఐటియుసీ నగరనాయకులు శ్రీరామ్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ మీటర్ రీడర్స్ నాయకులు జిల్లా కార్యదర్శి సిద్దయ్య మాట్లాడుతూ మీటర్ రీడర్స్ కు విద్యుత్ సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి, కనీస వేతనం అమలు చేయాలి 3.ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ. మాలాద్రి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.పిచ్చయ్య, ఒంగోలు డివిజన్ కార్యదర్శి బి. సిద్దయ్య, రీడర్స్ మల్లికార్జున, దత్తు మధు కుమార్ పాల్గొన్నారు.

## ఆలపాటి విజయానికి కూటమి శ్రేణులు కృషి చేయాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో కూటమి నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన విధివిధానాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా పరిశీలకులు జంగా కృష్ణమూర్తి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కూటమి నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారని తెలిపారు. ఆలపాటి గెలుపు కోసం టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలన్నారు. దేశంలోనే అతి ఎక్కువమంది కార్యకర్తలను కలిగి ఉన్న ఏకైక పార్టీ టిడిపి అని తెలిపారు. అందుకు నిదర్శనం పార్టీ సభ్యత్వాలు కోటి మందికి పైగా నమోదు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. గత పాలకుల అరాచకాలను, అణిచివేతలను ధైర్యంగా ఎదుర్కొని కూటమి అధికారంలోకి రావటానికి పట్టభద్రుల చేసిన కృషి ఎంతో ఉందని చెప్పారు. విద్యావేత్త మంచి వ్యక్తి, టిడిపి నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనగాని శివప్రసాద్, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు జి.పి.రామారావు, రేపల్లె రామాంజనేయులు, నియోజకవర్గ తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

**దావా సమన్లు ప్రకటన**

మహారాజశ్రీ రేపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి
వారి కోర్టులో OS 223/24
Between షేక్ మాబుసుభాని - వాది
షేక్ మస్తాన్‌వలి - ప్రతివాది
To
షేక్ మస్తాన్‌వలి, S/O ఖాజావలి, బేతపూడి రేపల్లె మండలం

పై నెంబరు దావాలో పైకోర్టు వారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం ది 21/02/25వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు వాయిదాకు ఉదయం 10.30 నిమిషాలకు పైకోర్టు వారి ఎదుట మీరు గాని మీ తరపు ప్లీడర్ గారు ద్వారా గాని హాజరుబడి మీ ఆక్షేపణలు తెలుపుకొలవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

**వాయిదా 21/02/2025**

**నల్లూరి వెంకటేశ్వరరావు, వాది తరపున అడ్వకేట్, రేపల్లె**

**63001 71005.**

# అంగన్వాడి కేంద్రాలలో ఇంకుడు గుంటలు ఏర్పాటు



బాపట్ల, మేజర్‌న్యూస్: భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించడానికి ప్రభుత్వం నిధులను విడుదల చేసిందన్నారు. ఒక్కొక్క ఇంకుడు గుంత నిర్మించడానికి రూ.16,000లు చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 261 అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిబంధనలు అనుసరించి పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. 256 గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జె రత్నబాబు, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా ఆలపాటిని గెలిపించాలి



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: విద్యావంతుడు,ఎన్నో విద్యాలయాలు నెలకొల్పిన విద్యా ప్రదాత,యువతకు ఉపాధి మార్గాలు కల్పించి వారి అభ్యున్నతికి పాటుపడే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఎమ్మెల్సీ గా గెలిపించుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి భాను గంగాధర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అమృతలూరు లో విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీ గా గెలిపించుకోవడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా కృషి చేస్తారన్నారు. విద్యావంతు డుగా విద్యాలయాల కల్పన, యువత ఉపాధి మార్గాల అన్వేషణ పట్ల అవగాహన కలిగి ఉన్న ఆల పాటి పట్టభద్రుల ఎమ్మెల్సీ గా సరి అయిన వ్యక్తి అన్నారు. అటువంటి వ్యక్తులను గెలిపించుకోవడం ద్వారా పట్టభద్రులు తమ ఆశయాలను నెరవేర్చుకోగలరు గుతారని గొట్టిపాటి గుర్తు చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటికి మొదటి ప్రాధాన్యత(1)ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# మెగా జాబ్‌మేళాలో ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సీడప్ సంయుక్త ఆధ్వర్యంలో గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆడిటోరియం, ఎర్రగొండపాలెం నందు మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గూడూరి ఎరిక్షన్ బాబు హాజరై మాట్లాడుతూ ఇటువంటి జాబ్ మేళా కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మరిన్ని నిర్వహించి ఇక్కడ ఉన్న నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడూ సపోర్టివ్‌గా ఉంటామని అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అధికారులను మరిన్ని జాబ్ మేళాలు ఈ నియోజకవర్గంలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో 20 కంపెనీల ప్రతినిధులు పాల్గొని వారి కంపెనీలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంకు కంపెనీల వారిగా 270 మంది నిరుద్యోగ యువత హాజరవుగా అందులో 96 మంది వివిధ ఉద్యోగాలకు సెలెక్ట్ కాగా 17మంది రెండవ రౌండ్‌కు షార్ట్ లిస్ట్ అయ్యారన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్ నాయుడు, ఎర్రగొండపాలెం జే.రవితేజ యాదవ్ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, రజనీకాంత్ జేడీయం, సీడ్ ఆప్, రాజారావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూములను పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్సన్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించి రైతుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.జాన్సన్ వీఆర్వోలను ఆదేశించారు. మండలంలోని వేంపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల పొలాలను మ్యాపుల ద్వారా పరిశీలించారు. రైతులు ఇచ్చిన అర్జీలను పరిష్కరించి వెంటనే వారి సంవత్సరాన్ని పరిష్కరించే విధంగా వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ, మండల సర్వేయర్ కాటం రాజు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రామాపురం, ఏ.కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల వైసిపి సీనియర్ నాయకుడు పాలగుల్ల మల్లికార్జునరెడ్డి పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాపురం గ్రామంలో నారా బాలసిద్ధారెడ్డి, ఓబులమ్మ దంపతుల కుమారుడు నారా వీర నారాయణరెడ్డి వివాహ వేడుకలు అదేవిధంగా మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామంలో షేక్ నాగూర్ వలి, బీబీ దంపతుల కుమారుడు షేక్ బాషా వివాహ వేడుకల్లో ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఇంచార్జి దద్దాలనారాయణ, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,సీనియర్ నాయకుడు పాలగుల్ల మల్లికార్జునరెడ్డి, భైరవకోన ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ సిద్దు రమణారెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్, టీచర్ కమ్మనేతి వెంకటేశ్వర్లు, సర్పంచులు ప్రవీణ్ కుమార్, రాధాకృష్ణారెడ్డి, పలువురు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన బిఇఎస్ ఛైర్మన్ ముప్పలనేని



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, తనయుడు యువ పారిశ్రామికవేత్త ముప్పలనేని శేషు సుమంత్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ సచివాలయం అమరావతి నందు శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేసి నట్లు ఒక ప్రకటన లో తెలియజేశారు.ఈ సందర్భంగా ముప్పలనేని శ్రీనివాస రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించ చడానికి వారు చేస్తున్న కృషి, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, తెలుగు ప్రజల జీవనాడి పోలవరం సత్వరమే పూర్తి అవటానికి అవసరమైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారాన్ని పొందుతూ కృత్రిమ మేధ రానున్న రోజులలో విశేష ఆదరణ పొంది లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా వారు చేస్తున్న కృషికి చంద్రబాబును అభినందించారు.బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ముప్పలనేని శ్రీనివాసరావు ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందిస్తూ ముప్పలనేని శేషగిరిరావు ఆశయ సాధనకు కృషి చేస్తూ విద్యా వ్యాప్తికి అవసరమైన చర్యలు చేపడుతూ కృత్రిమ మేధ ను ప్రోత్సహి స్తూ దానికి అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యలో మార్పులు తీసుకొచ్చి బాపట్లను ప్రముఖ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు బడ్జెట్లో నిధులు కేటాయించి త్వరగా తను పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె వీరారెడ్డి అన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17న కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద జరుగు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని గుజ్జుల ఎలమందరెడ్డి భవనంలో కరపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరారెడ్డి మాట్లాడుతూ ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు తాగు, సాగునీరు అందించుటకొరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో గుజ్జుల ఎలమందారెడ్డి, పూల సుబ్బయ్య, స్వానికొమ్ము కాశిరెడ్డి , కోటపాటి గురుస్వామి రెడ్డి, రావులపల్లి చెంచయ్య తో పాటు అనేకమంది కమ్యూనిస్టులు, మేధావులు, చట్టసభలతో పాటు ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును సాధించడం జరిగిందన్నారు. పామూరు మండలం లోని మోపాడు రిజర్వాయర్, పీసీ పల్లి మండలంలోని పాలేటి పల్లి రిజర్వాయర్, వెలిగండ్ల మండలం పందువ నాగుల వరం దగ్గర ఉన్న గండి రిజర్వాయర్, కనిగిరి మండలం లోని నెటటూరు గొల్లపల్లి రిజర్వాయర్, పునుగోడు రిజర్వాయర్ లను వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి తీసుకొచ్చి తద్వారా ఈ ప్రాంతాలకు తాగు, సాగునీరు వసతి కల్పించేలా తగిన శ్రద్ధ వహించాల న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు పేరం రఘునాథరెడ్డి, వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, ఇర్రి వెంకటరెడ్డి, ఆకుల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రిని కలిసిన బీజేపీ నేతలు



దొనకొండ, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మని దొనకొండ మండల బిజెపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు రొడ్డ వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దొనకొండ మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ముఖ్యంగా దొనకొండ స్టేషన్ నందు ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదల గురించి మాట్లాడడం జరిగింది. ఆయన దానిపై స్పందించి రైలు ఆగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వెంకట్రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దొనకొండ మండల అధ్యక్షులు మూఢమంచు మున్నెయ్య, పోతురాజు, వెంకట్రామయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానంపై అపోహలు వీడండి



బాపట్ల మేజర్ న్యూస్: అవయవదానం అనేది ఒక వ్యక్తి తన అవయవాలను మరొకరికి దానం చేయడం ద్వారా జీవితం రక్షించడానికి, మెరుగుపరచడానికి ఉపయోగపడే అత్యంత గొప్ప సేవ. ఇది కొత్త ఆశ కలిగించే కార్యం అని తెలియజేశారు బాపట్ల ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు. ఈ సందర్భంగా అవయవ దానం వల్ల కలిగే ఉపయోగాలను తెలియ పరిచారు.

**ప్రాణాలను రక్షించగలదు:** గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, అనేక రకాల కణజాలాలు వంటి అవయవాలు దానం చేయడం వల్ల అవి పనిచేయని రోగులకు కొత్త జీవితం లభిస్తుంది.

**జీవిత నాణ్యత మెరుగుపడుతుంది:** అవయవ వ్యాధుల కారణంగా నిత్యం బాధపడుతున్న వారికి అవయవ మార్పిడి ద్వారా ఆరోగ్యంగా, ఆనందం గా జీవించే అవకాశం లభిస్తుంది, చనిపోయిన తర్వాత కూడా మానవత్వాన్ని చాటుకోవచ్చు: మానవ జీవితానికి అర్థవంతమైన సేవ చేయాలని కోరుకునే వారు మరణానంతరం తమ అవయవాలను దానం చేసి మరెందరికో జీవితాన్ని ప్రసాదించగలరు.

**వైద్య శాస్త్ర అభివృద్ధికి తోడ్పడుతుంది:** అవయవదానం పరిశోధనలకు, వైద్య పరిజ్ఞాన అభివృద్ధికి ఉపయోగపడుతుంది. కొత్త చికిత్సా పద్ధతులు అభివృద్ధి చేయడానికి ఇది సహాయ పడుతుంది.

**అవయ వాల కొరత తగ్గిస్తుంది:** ప్రపంచవ్యాప్తంగా అనేక మంది అవసరమైన అవయ వాల కోసం ఎదురు చూస్తూ ఉంటారు. అవయవ దాతల సంఖ్య పెరిగితే, ఆ కొరతను తగ్గించొచ్చు. కుటుంబాలపై మానసిక, ఆర్థిక భారం తగ్గిస్తుంది: అవయవ మార్పిడి వల్ల ఒక కుటుంబం దాని స్నేహితులు, బంధువులు మానసికంగా, ఆర్థికంగా కాస్త రిలీఫ్ పొందగలరు. సమాజంలో అవగాహన పెరుగుతుంది: అవయవదానం గురించి ప్రజల్లో చైతన్యం పెరిగితే, మరింత మంది ఈ మహత్తరమైన పనికి ముందుకు వస్తారు.ఎవరు అవయవదానం చేయగలరు?: జీవితంలో ఉండగా మూత్రపిండం, కాలేయం, ఎముక మజ్జ, రక్తం, ప్లాస్మా లాంటి అవయవాలను దానం చేయవచ్చు. మరణానంతరం: గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, అగ్న్యాశయం, కార్నియా (కళ్ళు) తదితర అవయవాలను దానం చేయవచ్చునని అన్నారు.

# దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం

**– జయంతిలో ఎస్పీ ఏఆర్ దామోదర్ ఘననివాళి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక ఉద్దండుడు దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కొనియాడారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి ఎస్పీ, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, దామోదరం సంజీవయ్య చదువులోనే గాకుండా సాహిత్య, సాంస్కృతిక రంగాలలోనూ రాణించారన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు.చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి. వ్యవస్థని దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలో స్థాపించారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తూ ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని వివరించారు. ప్రజా సంక్షేమం అమలులో అందరి మన్ననలను పొందారన్నారు. వ్యవసాయం పై ఆధారపడిన రాష్ట్రంలో గాజుల దిన్నె, వరదరాజులు, పులిచింతల, వంశధార ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, వాటి నిర్మాణానికి దోహద పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏఈఎస్ డి.బాలయ్య, డీపీఓ ఏవో రామ్మోహన్, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన దర్శి డిఎస్‌పి లక్ష్మీనారాయణ




తాళ్లూరు, మేజర్‌న్యూస్: వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌ను దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ సందర్శించారు. పెండింగ్ ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి అలాగే రాత్రి సమయంలో గస్తీ ఏర్పాటు చేయాలి ఫిర్యాదుదారుల ను గౌరవంగా చూసుకోవాలి అని తెలిపారు. రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ లోపల రూములను బాగు చేసినందుకు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దినందుకు ఎస్ఐ మల్లికార్జున రావును అభినందించారు. సిఐ వై.రామారావు, ఏఎస్ఐ మోహన్ రావు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులతో దామచర్ల సత్య సమీక్ష



మద్దిపూడి, మేజర్ న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో 20వ తేది ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండలంలోని అన్ని శాఖల అధికారులతో రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సమీక్ష నిర్వహించడం జరుగుతుందని మండల ఎన్డీఏ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## వివాహ వేడుకలో మంత్రి గొట్టిపాటి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామ వాస్తవ్యులు కక్కెర పూర్ణయ్య కుమార్తె వివాహ రిసెప్షన్‌కు శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## నమ్మిన విలువలకు కట్టుబడిన వ్యక్తి సంజీవయ్య



దర్శి, మేజర్‌న్యూస్: నమ్మిన విలువలకు జీవితంతం కట్టుబడిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నానని డాక్టర్ లక్ష్మి తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలిదళిత ముఖ్య మంత్రిగా ఆయన ఖ్యాతికెక్కారు. తన పదవీ కాలంలో అనేక విప్లవాత్మక పథకాలతో ప్రజల అభ్యున్నతికి విశేషంగా కృషిచేశారు. నమ్మిన విలువలకు జీవితాంతం కట్టబడిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్నారు. ఆయన జయంతి వేడుకలను కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. దామోదరం సంజీవయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని డాక్టర్ లక్ష్మికోరారు.

## కేంద్రమంత్రి దృష్టికి పశ్చిమ ప్రాంత సమస్యలు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రిని పెద్ద దోర్నాల బిజెపి మండల కన్వీనర్ సురవరం గడ్డి వీరారెడ్డి కలిసి పశ్చిమ ప్రాంత సమస్యలను విన్నవించారు. ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజా శ్రీనివాస వర్మ శుక్రవారం ఒంగోలు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వక కలిశారు. అనంతరం పెద్ద దోర్నాల ప్రాంతంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా అసంపూర్తిగా మిగిలిన వెలుగొండ ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తి చేసి పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు.

సందిగ్ధ స్థితిలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమస్యను పరిష్కరించి పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా వెనుకబడిన మార్కాపురంను జిల్లాగా ప్రకటించి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని విన్నవించారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు భారీ పరిశ్రమలు స్థాపించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అధికారుల ఎదుట హాజరైన మద్దిపాడు గ్రామ సర్పంచ్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 5వ తేదీన స్థానిక మద్దిపాడు పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 49/1 సి 4 ఎకరాల్లో గ్రామ కంఠంలోని చిల్ల చెట్లను అక్రమంగా నరికి తరలిస్తున్నారని జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులకు గ్రామస్తులు, పంచాయతీ పాలక వర్గం సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ క్రమంలో జిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు మండల విస్తరణ అధికారి కే. రఘుబాబు పంచాయతీ కార్యదర్శి షేక్ నూరుల్లా, గ్రామ సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లను గ్రామ పంచాయతీ కార్యాలయంలో 14న శుక్రవారం నాడు విచారణ చేపట్టు ఉన్నట్లు గత వారం రోజుల కిందట ఇరువురికి నోటీసులు జారీ చేయడం జరిగింది. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈవోపీఆర్డి చేపట్టిన విచారణకు స్థానిక సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి షేక్ నూరుల్లా ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో హాజరు కాలేదు. ఈ క్రమంలో ఈవోపీఆర్డి గ్రామ సర్పంచ్ యం. వెంకటేశ్వర్లును ఆదేశించారు. గ్రామ పంచాయతీకి చెందిన స్థలము నందలి చిల్లచెట్ల అక్రమ నరికివేతపై జిల్లా ఉన్నతాధికారులకు విచారణాధికారి త్వరలో "విచారణ నివేదిక" అందజేయనున్నట్లు ఈఓపిఆర్డి కొండపి రఘుబాబు తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాలక మండలి సభ్యులు మద్దిపాడు పంచాయతీలోని గ్రామ కంఠ భూమిలో ఆదాయ వనరులు సమకూరే మొక్కలు నాటి పంచాయితీ ఆదాయాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని గ్రామస్తులు అంటున్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ తనిఖీ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీలపై ఆరా తీశారు. మార్కాపురం సబ్ కలెక్టర్ వచ్చిన సమయంలో తాసిల్దార్ కిన్నెర శాంతి, డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ, పలువురు అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు.

## రీసెర్వేలో లోపాలు లేకుండా చూసుకోవాలి

**భూముల రీ సర్వేను పరిశీలించిన జాయింట్ కలెక్టర్**

పొదిలి, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు ఈ భూముల రీ సర్వే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ రోనంకి కోపాలకృష్ణ సూచించారు.శుక్రవారం నందిపాలెం గ్రామంలోని భూముల రీసర్వే కార్యక్రమం లో పాల్గొని వివిధ సూచన చేశారు. రీసర్వేలో ఏమైనా లోపాలు ఉంటే సరి చేయించుకోవాలని అన్నారు. వీరితోపాటు కనిగిరి ఆర్డీవో శివరామీరెడ్డి,తహసిల్దార్ కృష్ణారెడ్డి రెవెన్యూ సిబ్బంది తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు 347 ఇంకుడు గుంతలకు శ్రీకారం

మద్దిపాడు, మేజర్‌న్యూస్: నేడు మండల పరిధిలో 347 ఇంకుడు గుంతలు తవ్వకం మరియు ప్రారంభోత్సవానికి శ్రీకారం చుడుతున్నామని ఒంగోలు క్లస్టర్ డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటస్వామి తెలిపారు. మండల పరిధిలోని 22 గ్రామపంచాయతీల్లో పలు గ్రామాల్లో మొత్తం 347 ఇంకుడు గుంతలను తవ్వి ప్రారంభిస్తామని ఈ ఇంకుడు గుంతలకు 6000 రూపాయల ఖర్చును ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు అందరూ సహకరించాలని ఆయన తెలిపారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం ప్రమాణ స్వీకారానికి హాజరైన అధికార ప్రతినిధి విజయలక్ష్మి



పొదిలి, మేజర్‌న్యూస్: బిజెపి జిల్లా అధ్యక్షుడిగా సెగ్గం శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారానికి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి హాజరయ్యారు. శుక్రవారం ఒంగోలులో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పొదిలి మండలం అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, నాయకులు యుద్ధం మహేష్ మండల నాయకులు తరలి వెళ్లారు .ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి వివిధ అసెంబ్లీల నుండి భాద్యతలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బెల్లం రమాదేవి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీ బొమ్మ నగర్‌లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గిద్దలూరు మున్సిపాలిటీ 11వ వార్డు వైసీపీ నాయకురాలు, నియోజకవర్గ అంగన్వాడీ వింగ్ అధ్యక్షురాలు బెల్లం రమాదేవి కుటుంబ సభ్యులను శుక్రవారం వారి నివాసంలో మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి పరామర్శించారు. బెల్లం రమాదేవి కుటుంబ సభ్యులకు అధైర్యం పడొద్దు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కెపి నాగార్జున రెడ్డి సోదరి రమాదేవి మృతి బాధకరమని, ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, అధైర్య పడొద్దని వారికి ధైర్యం చెప్పారు.

## ఉపాధ్యాయుడికి గ్రామస్తులు దేహశుద్ధి



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని వివై కాలనీలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయునికి ఆ గ్రామస్తులు శుక్రవారం దేహశుద్ధి చేసి స్తంభానికి కట్టేశారు. అందిన సమాచారం మేరకు ఉపాధ్యాయుడు వైవీ కాలనీలో ఉన్న పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఆ పాఠశాలలో పనిచేస్తున్న వంట మనిషిని విచక్షణ రహితంగా చెప్పు తీసుకొని కొట్టుతూ ఉంటే గ్రామస్తులు ఏమిటి అని అతని నివారిం చడానికి ప్రయత్నించగా వారిపై కూడా ఉపాధ్యాయుడు చెయ్యి చేసుకోవడంతో గ్రామస్తులందరూ కలిసి ఉపాధ్యాయుని పట్టుకొని స్తంభానికి కట్టివేసి దేహ శుద్ధి చేశారు. అనంతరం విషయం తెలుసుకున్న స్థానిక కురిచేడు పోలీసు వారు వెళ్లి ఉపాధ్యాయుని విడిపించి కురిచేడు గ్రామానికి తీసుకురావడం జరిగింది అని వంట మనిషి తెలియజేసింది.

## విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుందని వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవాలన్నారు. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఇండియన్ గ్యాస్ వినియోగంపై విద్యార్థినీ విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకొని గ్యాస్ వినియోగించుకుని క్షేమంగా ఉండాలని ఇండియన్ గ్యాస్ అధినేత నాగదేవర బాలాజీ పేర్కొన్నారు. టంగుటూరు మండలంలోని తూర్పు నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులకు ఇండియన్ గ్యాస్ వినియోగంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇండియన్ గ్యాస్ వినియోదారులు తమ గృహాలలో గ్యాస్ వినియోగించుకునే సమయంలో సిలిండర్ ఆఫ్ ఆన్ గమనించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను నాగదేవర బాలాజీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది ఉమాదేవి, శ్రీనివాసరావు, ఈశ్వరమ్మ, సురేష్, జ్యోతి, టంగుటూరు ఇండి యన్ గ్యాస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి: డిఎల్‌డిఓ



కనిగిరి, మేజర్‌న్యూస్: బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని బాల కార్మికులుగా కొనసాగరాదని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బంగారు బాల్యం, మిషన్ శక్తి సంబందించిన టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశం శుక్రవారం ఎంపిడిఓ హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా నివారణకు తీసుకున్న చర్యలు, ఆధార్ కార్డు నమోదు, బర్త్ సర్టిఫికెట్స్,0-18 సంవత్సరాల వనరబుల్ పిల్లల సర్వేపై సమావేశంలో సమీక్షించారు. వంద శాతం ఇన్స్టిట్యూషన్ డెలివరీలు ప్రోత్సాహించాలని సూచించారు. జడ్పిటీసి ఎం.కస్తూరి రెడ్డి, ఎంపిపి డి.ప్రకాశం మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలపై ప్రధానంగా దృష్టి సారిస్తూ వారిలో అక్షరాస్యత, ఆరోగ్యం, ఆర్థిక, సామాజిక సామర్థ్యాల పెంపుపై విస్తృత అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యం చేయడంలో ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డి ఎంవి రామ్మోహన్ రెడ్డి, మండల విద్యాధికారులు సుబ్బారావు, నారాయణ రెడ్డి, సిడిపిఓ సరోజిని, డిఆర్‌డిఎ వెలుగు ఎ.పి.ఎం ఎం.అశోక్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కె.నాగలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎం.రమేష్ బాబు, పోలీస్ పి.వెంకట సుబ్బయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ పార్వతి, సుమతి, మల్లేశ్వరి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బంగారు బాల్యాన్ని విజయవంతం చేయండి



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బంగారు బాల్యం కార్యక్రమాన్ని బాధ్యతగా పనిచేసే విజయవంతం చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, తాసిల్దారు డి.భాగ్యలక్ష్మిలు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఇఓఆర్‌డి డి.బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో తాసిల్దారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా బాలికలకు పూర్తిస్థాయి భద్రత కనిపించడానికి, అనాధలు, అనారోగ్యం, ఇతరత్రా సమస్యల నుండి వారిని కాపాడి వారికి సరైన చేయూతనివ్వడానికి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, కావున సిబ్బంది ముందుగా ప్రభుత్వం బంగారు బాల్యం కోసం ఏర్పాటుచేసిన ప్రొఫార్మాను అందులో వివరాలను సేకరించటం నమోదు చేయటంలో బాధ్యతగా పనిచేసే జాగ్రత్తగా వ్యవహరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగ మహిళకు హెల్పింగ్ హాండ్స్ చేయూత



మార్టూరు, మేజర్‌న్యూస్: అనురాధకు సుమారుగా 10 సంవత్సరాల నుంచి పెరాలసిస్ వ్యాధితో రెండు కాళ్లు ఒక చేయి పూర్తిగా పనిచేయని స్థితిలో, నోటిమాట కూడా సరిగా పలకలేని సోదరికి హెల్పింగ్ హాండ్స్ తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం, రెండు కిలోలు వంట నూనె, రెండు కిలోలు కందిపప్పు, రెండు కిలోలు చింతపండు, పది కిలోల బియ్యం అందించారు. ఈ సందర్భంగా జిహెచ్ నగర్ ఎక్స్ నెంబర్, కేబుల్ బాషా తమ వంతు సహాయంగా సోదరి అనురాధకు రూ.2వేలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు పఠాన్ ఖాదరవలి, కమిటీ సభ్యులు షేక్ హబీబా, కే హరిబాబు ( రిటైర్డ్ ఎస్సై), పుట్ట అయ్యప్ప స్వామి, కేబుల్ బాషా (జిహెచ్ నగర్ ), పుట్ట వెంకటేశ్వర్లు (రియల్ ఎస్టేట్) ఎం జనార్దన్ (సీతాదేవి కాలనీ) సకల ఆంజనేయులు(టెంట్ హౌస్) ఎస్ కే. ఖలేషా,(జిహెచ్ నగర్ టిడిపి) చందోలు ఖలేషా (కార్పెంటర్) ఆర్ఎస్ షమార్ట్ రహిమ, దరువు సుబ్బారావు మాస్టారు తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

# అమ్మవారి చీరలు బహిరంగ వేలం ప్రకటన

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన చీరలు ఈనెల 16వ తారీకు ఆదివారం ఉదయం 10 గంటల నుండి బహిరంగ వేలం ద్వారా భక్తులకు చీరలను విక్రయించడం జరుగుతుందని ఈ బహిరంగ వేలం పాట దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో జరుగుతుందని దేవాలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించండి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భూ సమస్యల పరిష్కారం మార్గం కోసం జనవరి నెలలో గ్రామాలలో రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు ఈ మండలంలో ఎన్ని వచ్చినాయి అని ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న పేర్కొన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు తొలుత రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు ఎన్ని వచ్చాయి ఎన్ని పూర్తి చేశారు. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి ఎప్పటిలోపు పూర్తి చేస్తారు. పెండింగ్ అవుటకు గల కారణాలు ఏమిటి అని అధికారులు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట తాసిల్దార్ బి.జనార్ధన్ మండల సర్వేరు వై.బాబురావు, మాల్యాద్రి, ఆర్ఐ ప్రసన్న లక్ష్మి, వీఆర్వో చైతన్య పాల్గొన్నారు.

# కంభంలో దారుణహత్య

### కన్న కొడుకుని హతమార్చిన తల్లి, మానవత్వం మరిచిన అన్న





కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని మేధార వీధిలో కన్న కొడుకు శ్యామ్ (35)ను కన్నతల్లి సాలమ్మ ఓ ఆటో డ్రైవర్ మోహన్‌తో కలిసి హత్య చేయించింది. తరువాత శరీర భాగాలను ముక్కలకు ముక్కలుగా నరికి మేదర బజారు సమీపంలోని పంట కాలువ వద్ద 3 గోన సంచుల్లో కుక్కి పడవేశారు. తర్వాత ఏమీ జరగనట్లు ప్రశాంతంగా ఉండిపోయారు. సాలమ్మ పెద్ద కొడుకు సుబ్రమణ్యం తన తమ్ముడిని ఆస్తికోసం తన తల్లి సాలమ్మ ఆటో డ్రైవర్ మోహన్‌తో కలిసి హత్య చేసినట్లుగా పోలీసులకు చెప్పడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు శరీర భాగాలు పడవేసిన ప్రాంతానికి వెళ్లి శరీర భాగాలను గుర్తించారు. తల్లి సాలమ్మ, ఆటో డ్రైవర్ మోహన్‌తో పాటు శ్యామ్ పెద్దన్న అయినా సుబ్రహ్మణ్యాన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితులు చెబుతున్న కారణాలు పొంతన లేకపోవడంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఆస్తి తగాదాల నేపథ్యంలో హత్య జరిగినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు అంటున్నారు.

## జెసిబితో పారిశుద్ధ్య పనులు



కొండేపి, మేజర్‌న్యూస్: ప్రత్యేక పారిశుధ్యంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైనటువంటి కొండేపి పంచాయతీలో టంగుటూరు రోడ్డులో పంచాయతీ సెక్రటరీ బిళ్ళ అంకయ్య ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండేపి ప్రధాన రహదారుల వెంట ఉన్నటువంటి చెత్త చెదారాన్ని తొలగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జాళ్ళపాలెం రోడ్డులో బ్లీచింగ్ చల్లే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు.

## వల్లూరమ్మ దేవస్థానంకు రూ.28,36,000లు ఆదాయం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న వల్లూరమ్మ దేవస్థానంకు షాపులు బహిరంగ వేలం ద్వారా రూ.28,36,000ల ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి.రమేష్ బాబు తెలిపారు. 1,4,2005 నుండి 31,3,2026 రెండు సంవత్సరాల వరకు శుక్రవారం వివిధ షాపులకు బహిరంగ వేలం వేయగా పలువురు బహిరంగ వేలంలో షాపులను పాడుకోవటం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సిహెచ్ వేణుగోపాల్, ముంగమూరు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి ఎం.శ్రీనివాసరావు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు పోలీస్ స్టేషన్ ను బాపట్ల డిఎస్పి గోగినేని రామాంజనేయులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను పరిష్క రించాలని చందోలు ఎస్సై స్వామి శ్రీని వాస్‌కు ఆదేశించారు. స్టేషన్ పరిసరా లను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరి సరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలని సూచించారు.

## వరుసగా ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమానుపల్లి తర్లుపాడు, మీర్జాపేట నాగేళ్లముడుపు గ్రామాలలో గత కొన్ని రోజుల క్రితం ఆరు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లు అపహరించారని మరువక ముందే మరో రెండు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లను దొంగలు అపహరించారు విషయానికి వస్తే గొల్లపల్లి, కారుమాను పల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను దొంగలు అపహరించారు. తర్లుపాడు విద్యుత్ ఏఈ హనుమా నాయక్, విద్యుత్ ఏడి సియా నాయక్, తర్లుపాడు ఎస్ఐ బ్రాహ్మానాయుడు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# గుండ్లకమ్మతో పాటు ముంపు వాసులను ముంచిన వైకాపా

**ఐదేళ్ల అరాచక పాలనతో తట్ట మట్టిపని కూడా చేయలేదు**

**గుండ్లకమ్మ నిర్వాసితులను ఆదుకోనున్న కూటమి ప్రభుత్వం**

**ముంపు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన**

**రూ.20 లక్షలతో రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం పూర్తి**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి, మేజర్‌న్యూస్: ఒక్కసారి అంటే... నమ్మి ఐదేళ్లు అధికారమిచ్చిన ప్రజలకు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నరకం చూపెట్టారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అద్దంకి నియోజకవర్గం కొరిశెపాడు మండలంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపునకు గురైన యర్రబాలెంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యుద్ధ ప్రాతిపదికన రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను మంత్రి ప్రారంభించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఏడు ముంపు గ్రామాల ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుండ్లకమ్మ ముంపు గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, పాఠశాలలు, దేవాలయాల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముంపు గ్రామాలను ఆదుకుంటుందని అభయమిచ్చారు. ఐదేళ్లు అధికారం అనుభవించినా గుండ్లకమ్మ ప్రాజెక్ట్





నిర్వాసితులపై జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం కనీస కనికరం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తట్ట మట్టి పని కూడా చేయలేదని దుయ్యబట్టారు. ప్రాజెక్ట్‌తో పాటు నిర్వాసితులను కూడా జగన్‌రెడ్డి నట్టేట ముంచి గాలికొదిలేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం యర్రబాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కాలనీవాసులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు కూటమి వ్యతిరేకం

**చట్టం తనపని తాను చేసుకుపోతుంది**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం**

**మీడియాతో మంత్రి డాక్టర్ స్వామి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు: అక్రమ అరెస్టులకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా బాలా వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఒంగోలు కలెక్టరేట్ ఎదుట మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకల్లో మంత్రి బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి మంత్రి నివాళులర్పించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నాయకుడు వల్లభనేని వంశీ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. గతంలో వైసీపీ ప్రభుత్వం చేసినట్లు తమ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విలువలకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై గత ప్రభుత్వం నాడు వ్యవహరించినట్లు తాము ప్రవర్తిస్తే సగం మంది వైసీపీ నాయకులు జైళ్లూ, కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉండేవారని చెప్పారు. పోలీసుల విచారణలో దోషులు అని తేలితేనే వారిని అరెస్టు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హామీలు ఇచ్చిన మేరకు ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు ఏడాది పాటు అమ్మ ఒడిని అమలు చేయలేదన్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిరాక ముందే పథకాల అమలుపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా నాయకుల పరిస్థితి మారలేదని అన్నారు.

# నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్ భూపరిహారం రూ.12.50 కోట్లు మంజూరు



కనిగిరి, మేజర్‌న్యూస్: నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ కు సంబంధించిన పనులు వేగవంతంగా జరిగేందుకు మార్గం సుగమం అయినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ రైల్వేలైన్ పనులకు గాను 116.44 ఎకరాలకు 12.50 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఈనెల 4న నారా లోకేష్, సీఎస్ విజయానంద్‌ను కలసి పరిహారం మంజూరు గురుంచి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. నడికుడి - శ్రీకాళహస్తి మార్గంలో ప్రతిపాదించిన గార్లపేట స్టేషన్ నుంచి కనిగిరి స్టేషన్ పరిధిలోని 2.7 కిలోమీటర్ల పరిధిలో ఉన్న భూములకు సంబంధించిన పరిహారం రూ.12,38,68,265లు 116.44 ఎకరాలకు సంబంధించిన రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రైతుల ఖాతాల్లో భూపరిహారం జమ కావడం రైలుమార్గ పనులు వేగవంతం అయ్యేందుకు అవకాశం ఉందని తెలిపారు. దీంతో కనిగిరి నుంచి పామూరు వరకు సంబంధిత మార్గంలో రైల్వే పనులు మరింత చురుగ్గా సాగుతాయన్నారు. ఇందుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్‌కు, సీఎస్ విజయానంద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విశాఖ ఉక్కును ప్రైవేట్‌పరం చేయబోం

**ప్రజల ఆకాంక్షకు అనుగుణంగానే ముందుకెళ్తాం**

**మీడియాతో కేంద్ర భారీ, ఉక్కు పరిశ్రమ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను అన్ని విధాలుగా ఆదుకునేందుకు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక దృష్టి సారించినట్లు కేంద్ర భారీ, ఉక్కు పరిశ్రమ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ అన్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ నాయకత్వం రూ.11400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని బాలాజీ తిరుపతిరావు కళ్యాణ మండపంలో శుక్రవారం జరి గిన నూతన ప్రకాశం జిల్లా అధ్యక్షుని ప్రమాణ స్వీకారోత్సవంలో మీడియాతో మాట్లాడారు. పరిశ్రమ భవిష్యత్తు అభివృద్ధి పనులు నడిపించేందుకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. స్టీల్ ఉత్పత్తిని 2030 సంవత్సరం నాటికి 300 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచే విధంగా కృషి చేస్తున్నామని వారు తెలిపారు. పరిశ్రమల మనుగడను ఏ విధమైన ఆటంకాలు ఉండవని తెలిపారు. కొంతమంది కావాలని తప్పు దోవ పట్టించేందుకు ప్రకటనలు చేస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దని వారన్నారు. నాలుగు నెలలుగా పేరుకుపోయిన బకాయిలను కూడా అందించడం జరిగిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ విశాఖ హక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం విశాఖ రైల్వే జోన్‌కు స్థలం కేటాయించలేని కారణంగానే రైల్వే జోన్ పక్రియ ఆగిపోయిందన్నారు. దానిని ఇప్పుడు స్థల సేకరణ అయిన తర్వాత రైల్వే జోన్ ప్రకటించారని, నిధులు కూడా కేటాయించడం జరిగిందని పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా నేతలు పాల్గొన్నారు.

# తాడిపత్రికి విషయ పరిజ్ఞానం తక్కువ: గూడూరి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: అధికార మదంతో నాడు వైసీపీ నేతలు చేసిన అరాచకాలు అక్రమాలు దౌర్జన్యాలు, పాపాలకు నేడు శిక్ష అనుభవిస్తున్నారని, ఇవి కక్ష సాధింపులు ఎలా అవుతాయని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ధ్వజమెత్తారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. నాడు వైసీపీ నాయకుల బరితెగింపు రాజకీయాలకు నేడు మూల్యం చెల్లించుకుంటున్నారని పేర్కొన్నారు. అరాచకాలు చేసి అరెస్టులు చేస్తే మొసలి కన్నీరు కారిస్తే అబద్ధాలు నిజాలైపోవని గుర్తుచేశారు. నాడు గన్నవరం ఎమ్మెల్యేగా వంశీ చేసిన అరాచకాలు, అక్రమాలు అన్నీఇన్నీ కావని, గన్నవరం టిడిపి కార్యాలయంపై పట్టపగలు రౌడీమూకల్ని పంపి దాడి చేయించి తెదేపా నేతల వాహనాలు తగులబెట్టడం దేశం మొత్తం చూసిందన్నారు. కానీ ఇది తాడిపత్రి చంద్రశేఖర్‌కి కనిపించకపోవడం విషయ పరిజ్ఞానం తక్కువ, వితండవాదం ఎక్కువగా తెలిపారు. వైసిపి పాలనా కాలంలో అధికారమదంతో చేసిన ప్రతి అహంకారపూరిత చర్యలకు తప్పక మూల్యం చెల్లించుకుంటున్నారని, తప్పు చేసిన వారెవరు తప్పించుకోలేరని తెలియజేశారు.

# అట్టహాసంగా 'శెగ్గెం' ప్రమాణ స్వీకారం

**రాష్ట్ర నేతలు, కేంద్ర మంత్రి సమక్షంలో బిజేపి జిల్లా అధ్యక్షునిగా బాధ్యలు**

**ప్రకాశంలో బిజేపి బలోపేతమే నా లక్ష్యం: శెగ్గెం శ్రీనివాసరావు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షుడు శెగ్గెం శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఒంగోలులోని బాలాజీ తిరుపతిరావు కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి బిజేపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖా సహాయమంత్రి భూపతి శ్రీనివాస వర్మలు అతిథులుగా హాజరైయ్యారు. వారి సమక్షంలో శెగ్గెం శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా బిజేపి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో కేంద్రమంత్రి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో ఒక కీలక ప్రాణాలను చోటుచేసుకుందని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి కార్యకర్త స్థాయి నుండి నాయకులు స్థాయి వరకు ఎదిగి ఒదిగి పని చేసిన బీసీ సామాజిక వర్గానికి చెందిన సెగ్గం శ్రీనివాసరావును బిజెపి నూతన అధ్యక్షునిగా ఎంపిక చేయటం ఆనందదాయకమని, అందరూ నాయకులు కలిసి పనిచేసి పార్టీ ప్రతిష్టను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమానిక పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల పదాధికారుల ప్రధాన కార్యదర్శి మధుకర్, పార్టీ రాష్ట్ర నాయకులు నిడమనూరు కళ్యాణ చక్రవర్తిలు పార్టీ బలోపేతం అభివృద్ధి క్రింది స్థాయిలో సంక్షేమాలను పథకాలను తీసుకువెళ్లి భారతీయ జనతా పార్టీ వైపు ముగ్గు చూపే విధంగా పనిచేయాలని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తూ ఆయన నాయకత్వాన్ని బలపరుస్తున్నాయని అందుకోసమే పార్టీని మరింత అభివృద్ధి సాధిస్తే పరానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తాను చాటుకొని రాష్ట్రస్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు గుండా శ్రీనివాసరావు, ఎస్ఎన్ పాడు మాజీ ఎమ్మెల్యే ధారా సాంబయ్య, జిల్లా ఇంచార్జ్ జి.రవిశంకర్, పివి కృష్ణారెడ్డి, సరసనగండ్ల శ్రీనివాసరావు, డాక్టర్ కే. నరసింహారావు లక్ష్మీనారాయణ, బొద్దులూరు ఆంజనేయులు సరోజిని యోగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డితో మాట్లాడి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, మీ ఆయురారోగ్యాలు బాగుండాలని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో ఒంగోలుకి తిరిగి రావాలని నాయకులు, మాగుంట అభిమానులు కోరారు.

## దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు నిర్వహించిన ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు. తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో అయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఓ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డిఎస్పీ విజయసారథి, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఆర్.ఐ మౌలుద్దీన్ డిపిఓలో విధులు నిర్వహించే వివిధ విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటితరం యువత సంజీవయ్యను ఆదర్శంగా తీసుకోవాలి: బండికెళ్ళ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి వివిధ సంఘాల, ఉద్యోగులు , పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాత మండల పరిషత్ కార్యాలయం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్రవారము ఘనంగా నివాళులర్పించారు. బి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి గుదే రాజారావు, దానియేల్, ఆనందరాజు, చంద్రబాబు, తమలపాకుల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శాఖ గ్రంథాలయం నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమం శాఖా గ్రంధాలయం దోర్నాల నందు జరుపుకోవడం జరిగింది. స్వర్గీయ దామోదరం సంజీవయ్య చిత్రపటానికి గ్రంథ పాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి పూలమాలవేసి ఘనముగా నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్య క్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గం శాస నసభ్యులు మహ మ్మద్ నజీర్ అహ్మద్ పుట్టిన రోజు సందర్భంగా వారి క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించిన యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు తిరువీధుల శంకర ప్రసాద్.

## హంస వాహనంపై ముద్దుగోపాలుడిగా భక్తులకు దర్శనం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా హంస వాహనంపై ఉభయదాతలు కీ.శే.గోపు వెంకటయ్య ధర్మపత్ని శ్రీదేవి సిద్ధం శివకుమార్ దంపతులు వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు ఆధ్వర్యంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.

# దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి ని కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి, తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రములో, ఆంధ్ర రాష్ట్రములో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించాడు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అవడము కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి. ఈయన కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షుడు. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది. సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో ఒక దళిత కుటుంబములో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించాడు. ఐదుగురు పిల్లలున్న ఆ కుటుంబములో చివరివాడు సంజీవయ్య. ఆయన కుటుంబానికి సొంత భూమి లేకపోవడము వలన నేత పనిచేసి, కూలి చేసి జీవనము సాగించేవారు. 1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో



చేరి 1938లో ఎస్ ఎస్ ఎల్ సి జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యాడు, సంజీవయ్య 1946లో అప్పటి బళ్లారి జిల్లా జడ్జి కే.ఆర్.కృష్ణయ్య చెట్టి ప్రోత్సాహముతో మద్రాసు లా కాలేజీలో ఎఫ్.ఎల్ లో చేరాడు. అప్పట్లో కాలేజీలో స్కాలర్‌షిప్పు ఇచ్చే పద్ధతి ఉండేది కాదు. అందువలన సంజీవయ్య మద్రాసు జార్జ్ టౌన్ లోని ప్రోగ్రెస్సివ్ యూనియన్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం గణిత అధ్యాపకునిగా పనిచేశాడు. అక్కడ ఇచ్చే 90 రూపాయల జీతముతో హాస్టలు ఖర్చులు భరించేవాడు అని తెలిపారు. డాక్టర్ ఎ. అరుణ కుమారి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇంఛార్జ్ ఓ.ఎస్. ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై. ఫణీంద్ర కుమార్ తదితర బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లింలను మోసగించిన కూటమి ప్రభుత్వం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకొచ్చినట(జె డబ్ల్యూసి) వక్ఫ్ సవరణ బిల్లుకు సంబంధించి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్డీఏ కూటమిలో భాగస్వామి అయిన నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటానని వాగ్దానంచేసి నేడు తీరం దాటాక తె ప్పతగలేసినట్టు వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం గురించి పార్లమెంట్లో బిల్లు పాస్ చేసే ప్రయత్నంలో సి యం చంద్రబాబు నాయుడు తన వంతు మద్దతు తెలియచేయడం అనేది ముస్లిం సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదన్నారు . వక్ఫ్ అంటే కేవలం ముస్లిం సమాజం పూర్వీకులు వారి సొంత ఆస్తులను అల్లా పేరుతో దానం ఇచ్చిన ఆస్తులు,ఈ వక్ఫ్ బోర్డు అనేది ఒక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ, ఈ సంస్థలో కేవలం ముస్లిం సమాజానికి మాత్రమే నేటి వరకు బోర్డు సభ్యులుగా ఎన్నుకోవడం జరుగుతున్నది, కానీ నేడు ఎన్డీఏ గవర్నమెంట్ చేస్తున్న సవరణలో వక్ఫ్ బోర్డు మెంబర్లుగా ఇద్దరు నాన్ ముస్లిములను ఎన్నుకోవాల్సిందిగా చట్ట సవరణ చేస్తున్నారని సిరాజుద్దీన్ పేర్కొన్నారు.అంతేకాకుండా ఇకపై ఎలక్షన్స్ ఉండవు.వక్ఫ్ బోర్డులో కేవలం నామినేట్ వ్యక్తులను ఎన్ను కుంటారు.ఈ నామినేట్ ప్రక్రియలో మేజర్ వ్యక్తులు నాన్ ముస్లిమ్స్ అయ్యే అవకాశం కూడా ఉందన్నారు. మరో విషయం ఏమిటంటే లిమిటేషన్ యాక్ట్ ప్రకారం హిందూ ఎండోమెంట్ బోర్డ్, సిక్కుల గురుద్వార్,క్రిస్టియన్ లపై అమలు కానప్పుడు వక్ఫ్ బోర్డు ఎందుకు ఈ ఎన్డీఏ ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు.వక్ఫ్ ఆస్తులను జిల్లా కలెక్టర్ల ద్వారా నియంత్రిం చాలని చూస్తున్నారు, ఏదైతే సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వక్ఫ్ బై యూజర్ ఇచ్చిందో ఎన్డీఏ వ్యతిరేకంగా పనిచేస్తుందనటం లో సందేహం లేదన్నారు.హిందూ ఎండోమెంట్ బోర్డులో నాన్ హిందువులను ఎలా అయితే చేర్చుకోరో-వక్ఫ్ బోర్డులో నాన్ ముస్లిం చేర్చడం అనేది ఎలా చట్టం చేస్తారు?

ఇది కేవలం వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తుంది,ఇందులో మసీదులు,దర్గాలు,ఖబ్రస్థాన్(బరియల్ గ్రౌండ్)పీర్ల మాన్యం లకు దానం చేసిన వాటిపై ఎన్డీఏ ప్రభుత్వం అమెండ్మెంట్ పాస్ చేసుకుంటుందని తెలిపారు. చంద్రబాబుముస్లిం సమాజాన్ని నిలువెత్తు నమ్మించి మోసం చేసారని మండిపడ్డారు. తిరుమల-తిరుపతి దేవస్థానంలో ప్రభుత్వం 11మంది నాన్ హిదూలను విధులనుండి ఎందుకు తొలగించారు? మరి ముస్లిం సమాజానికి ఇచ్చిన మాట తప్పినట్టు కాదా ఇది దగా కాదా?మోసం కాదా అని అడుగుతున్నానన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు పై స్పష్టత లేదు నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని ఇన్నాళ్లుగా ఇవ్వని ఇమామ్,మౌజన్ లకు గౌరవవేతనాలు,రంజాన్ తోఫా గుర్తుకు వస్తున్నాయా అని సిరాజుద్దీన్ ప్రశ్నించారు.

# మనసు నిలకడతో స్కూలు బస్సులు నడపాలి: అడిషనల్ ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ లకు ఉచిత వైద్య పరీక్షలు, రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్. పి టి.పి.విఠలేశవ్వర్ మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయంలో మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని పర్సనల్ సమస్యలతో వత్తిడులకు లోనవుతూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదం జరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. డ్రైవర్లు డ్రైవ్ చేసి ఇంటికి తిరిగొచ్చే వరకు ఇంటి దగ్గర భార్య, పిల్లలు ఎదురు చూస్తూ ఉంటారన్న విషయాన్ని డ్రైవర్లు గుర్తుపెట్టు కోవాలన్నారు. బస్ లలోనూ ఆటో లలోనూ పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడం నేరమని తెలిపారు. బస్ లను నడపడానికి కావలసిన అన్ని డాక్యుమెంట్లను ఫోర్స్ లో ఉండేలా చూసుకోవాలన్నారు. టు వీలర్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని కోరారు. ప్రమాదాలలో గాయపడిన వారికి సాయం చెయ్యడానికి పౌరులు అందరు ముందుకు రావాలని, వారికి పోలీసు ల నుండి గాని, మెడికల్ సిబ్బంది నుండి గాని ఏ విధమైన ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. డ్రైవర్లకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి




ఎస్. విజయమ్మ మాట్లాడుతూ డ్రైవర్లు తరచు వైద్య పరీక్షలు చేయించు కోవాలని మరీ ముఖ్యంగా కంటి చూపునకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు. పి.ఎం.జె. వై జీవిత భీమా పథకం లో జాయిన్ కావాలని డ్రైవర్లను ఆమె కోరారు. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, టి.కె.పరంధామ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ బస్ లను ఎప్పటికప్పుడు కండిషన్లో ఉండేలా చూసుకోవాలని, హైవే జంక్షన్ లలోను, కాలువ పక్క రోడ్ లలోనూ డ్రైవ్ చేసేప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. ఆర్.టి.సి, డి.ఎం. బి.శ్రీమన్నారాయణ, ఆప్థమాలజిస్ట్ శ్రీనివాసరావు, సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ, కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ రంగారావు, ప్రసన్న కుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ పి.అంకమ రావు,కిషోర్ బాబు, అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు శెగ్గం ప్రమాణ స్వీకారంలో అపిసెట్టి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన శెగ్గం శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ పాల్గొని ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మతో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి వివిధ అసెంబ్లీల నుండి బాధ్యతలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడివో



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద ఉల్లగల్లు పంచాయతీలోని చెత్త నుండి చంపద తయారు చేసే కేంద్రంను ఎంపీడీవో ఆర్.జనార్ధన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రములు అన్ని ఉపయోగంలోకి తీసుకొని వచ్చి గ్రీన్ అంబాసిడర్ల ద్వారా గ్రామాలలో ఉన్న చెత్తను ఇంటి ఇంటి నుండి సేకరించి మొత్తం చెత్తను డబ్ల్యూపిసి షెడ్డు వద్దకు తరలించి వారిని తయారీ కార్యక్రమం చేపట్టాలని కార్యదర్శులకు సర్పంచ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనమాల నాగేంద్రం పిచ్చయ్య, కార్యదర్శి జె.రాజరాజేశ్వరి, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటికి పల్లికోనలో ముమ్మర ప్రచారం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లికోన గ్రామంలో కూటమి ప్రభుత్వం బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ గ్రామ మాజీ సర్పంచ్, బిసి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ,టిడిపి నాయకులు రాయన ప్రసాదరావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారాన్ని ముమ్మరం చేశారు.గ్రాడ్యుయేట్ ల ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందిస్తూ మొదట ప్రాధాన్యత ఓటు(1) వేయవలసినదిగా గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేజెళ్ళసతీష్,ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు,మాజీ సర్పంచ్ మండవ రామకోటేశ్వరరావు, వేజెళ్ళ సోమశేఖర్, సూరేపల్లి సాగునీటి సంఘం డైరెక్టర్ షేక్ ఇబ్రహీం ఖలీల్,రావూరి వరప్రసాద్, తెలుగుదేశం పార్టీ యువ కార్యకర్తలు, స్కూల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మలాపురంలో ఫ్రైడే డ్రై డే



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు బొమ్మలాపురం గ్రామం నందు చింతల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.మంత్రు నాయక్ ఆధ్వర్యంలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ప్రతి శుక్రవారం ఇళ్లలోని తొట్లను శుభ్రంగా కడిగి ఎండ బెట్టుకొని ఉపయోగించుకోవాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరము ఉన్నచో వైద్య సిబ్బందిని సంప్రదించి రక్త పరీక్షలు చేపించుకోవాలని తెలియజేశారు. స్థానిక అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి దోమల ద్వారా వచ్చే వ్యాధులు గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సి.హెచ్.రమేష్ బాబు, సూపర్ వైసర్ కె.ఇశ్రాయేల్, వైద్య సిబ్బంది ఏ.భరత్ భూషణ్, మీరావలి, ఆశా కార్యకర్తలు యం.లక్ష్మీ దేవి, కాశీ ఈశ్వరి, హుస్సేన్ బి పాల్గొన్నారు.

## రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భూమి ఉన్నటువంటి ప్రతిఒక్కరు రైతుసేవాకేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఇ.వి.రమణ తెలిపారు. శుక్రవారం మండలంలోని రేగులచెలక గ్రామంలో రైతువిశిష్ట గుర్తింపుసంఖ్య నమోదుపై రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ భూమిఉన్న ప్రతిరైతు తప్పనిసరిగా 11అంకెల రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అనుబంధ సంస్థల ద్వారా వ్యవసాయ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని అదేవిధంగా వ్యవసాయశాఖ సేవలను సులభతరంగా అమలుచేయడానికి ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రేషన్ తీసుకువచ్చినట్లు రైతులు రైతుసేవాకేంద్రంలో రిజిస్ట్రే షన్ చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఇ.వి.రమణ, వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, ఎఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బం ది పి.అనూష, చిరంజీవి, వెంకటేశ్వర్లు, రైతులు, స్థానికు లు పాల్గొన్నారు.

## అక్కినేని నాగార్జునను కలిసిన నిజామ్



బాపట్ల మేజర్ న్యూస్: సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 2025 రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో తెలుగు వారియర్స్, కర్ణాటక బుల్డోజర్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్ కు విచ్చేసిన అక్కినేని నాగార్జున ను అభిమనపరంగా కలసి జ్ఞాపకంగా ఉంచుకొనుటకు ఫోటో దిగారు పిట్టల వాని పాలెం తెదేపా నాయకుడు నిజామ్. సామాజిక మధ్యమంలో పిట్టల వాని పాలెం మండలం నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ మరియదాసు కు వార్తా ప్రచురణకు పంపించారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ కు మతిస్థిమితం లేని మహిళ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద మతిస్థిమితం లేని మహిళ గత రెండు రోజుల నుండి పరిసర ప్రాంతాల్లో ఉంటుందని పట్టణ తెలుగుదేశం పార్టీ కస్టర్నె ఇంచార్జ్ శిలం శ్రీనివాస్ కుమార్, బీసీ సంఘం సభ్యుడు గోపి సఖి వన్ స్టాప్ సెంటర్ ఇన్చార్జి ఉషారాణి కి అప్పగించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ ఒక మహిళకు ఆపద కలిగి ఉన్నప్పుడు రక్షణ కల్పించడంలో మా వంతు బాధ్యతను మేము నిర్వహిస్తామని చెప్పారు. శ్రీనివాస్, గోపి లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# శీలంవారిపాలెంలో ఫ్రైడే డ్రైడే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని పట్టణ ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల శీలం వారి పాలెం సచివాలయం పరిధిలో గల 21వ వార్డు యందు బాపట్ల పట్టణ పురపాలక సంఘం కమిషనర్ జి . రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, దోమల పెరుగుదల నియంత్రణ, నివారణ చర్యలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ పట్టణం పురవీధులులో దోమ పుట్టకూడదు - దోమ కుట్టకూడదు. చిన్న దోమ - పెను ప్రమాదం , దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలి అని నినాదాలతో పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పురపాలక కమిషనర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో ఇంటి వెలుపుల చెత్తా చెదారం ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రీన్ అంబాసిడర్ వారికి అందజేయాలి ఇంటిలోని చెత్తా చెదారం ను సైడ్ కాలవలు వేయడం వల్ల మురుగునీరు పారుదలకు ఆటంకం కలిగి దోమలు పెరిగి వాటి లార్వాలు వృద్ధి చెందడం వలన దోమల విపరీతంగా పెరిగి దోమకాటు ద్వారా కలిగే కీటక జనిత వ్యాధులు అయినటువంటి మలేరియా, డెంగ్యూ ,చికెన్ గునియా,బోదకాలు, మెదడువాపు, జికా వైరస్ వంటి వ్యాధులు వచ్చును. కావున సైడ్ కాలువలో మురుగునీరు నిల్వ ఉండకుండా పారుదల జరిగినట్లు ప్రజలు పారిశుధ్య కార్మికులకు శానిటరీ సిబ్బంది సహకరించాలని కోరారు. ప్రతి శుక్రవారం ఈ ఫ్రైడే డ్రై డే కార్యక్రమమును ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఆచరించి దోమల కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.ఎవరికైనా జ్వర లక్షణములు కనిపించిన వెంటనే స్థానికంగా ఉన్న ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకుని ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ, వ్యాధులు నియంత్రణ నివారణకు ప్రజల తమ వంతు సహకారము అందించాలని ప్రజలకు కరపత్రాలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో వైద్యులు పట్టణ మలేరియా హెల్త్ సూపర్వైజర్, వైద్య ఆరోగ్య సిబ్బంది శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది పారిశుధ్య కార్మికులు, మలేరియా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## పోషణ్ బి పడాయి బి రెండో రోజు శిక్షణ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని పోషణ్ బి పడాయి బీ శిక్షణ కార్యక్రమం పిట్టలవానిపాలెం హై స్కూల్ లో నిర్వహించారు. 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అభివృద్ధి 80% ఉంటుంది. సున్నా నుండి మూడు సంవత్సరాల పిల్లలకు నవచేతన రూపంలో తల్లికి గృహ సందర్శన వలన ప్రేరణ ఇవ్వడం జరుగుతుంది. అలాగే మూడు సంవత్సర నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆదర్శల రూపంలో క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరుగుతుంది. అలాగే పిల్లలకు ఐదు రకాల అభివృద్ధి ఎలా అందుతుంతో తెలపాలి. రెండవ రోజు భాగంగా శరీర నిర్మాణానికి అవసరమయ్యే ధాన్యాలు, పప్పు దినుసులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు,పాలు,పాల పదార్థాలు పిల్లలకు సమపాళ్ళలో ఇవ్వలి అలాగే గర్భవతిగా ఉన్న దగ్గర నుండి బిడ్డకు 2 సంవత్సరాలు వచ్చే కాలం, సంరక్షణ, రక్తహీనత,తల్లి బిడ్డకు పాలు ఇచ్చే విధానం విటమిన్స్ ఆరు నెలలు కు డివార్మింగ్ టాబ్లెట్స్ ఇవ్వాలి. సరైన సమయంలో వ్యాధి నిరోధక టీకా వేయించాలి. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అరుణ కుమారి, రాధా పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో పర్యవేక్షణ కరువు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు ప్రభుత్వం గ్రామ అంగన్వాడి సెంటర్లు ఏర్పాటు చేసి కేంద్రాల్లోని మౌలికమైన సదుపాయాలు కల్పిస్తుంది అయితే ప్రతి గ్రామంలో అంగన్వాడి సెంటర్లు నిర్వహించారు. ఈ మండలంలో జరుగుమల్లి కామేపల్లి రెండు సెక్టార్లు విభజించారు అయితే జరుగుమల్లి సెక్టార్ పరిధిలో 28 సెంటర్లు ఉన్నాయి అయితే ఈ కేంద్రాల్లో కార్యకర్తలు ఉంటే ఆయాలు ఉండరు, ఆయాలు ఉంటే కార్యకర్తలు ఉండరు, కనీసం ఈ సెక్టార్ పరిధిలో కనీసం 10 మంది పిల్లలు ఉన్నచోట అంగన్వాడి సెంటర్ కనిపించడం కష్టం. ఈ కేంద్రాలకు సెక్టార్ సూపర్వైజర్ తనిఖీలు మాత్రం అంతంత మాత్రమే తనిఖీలు చేసి వెళ్తుంటారు. ఇంకా అంతే సంగతి అన్నీ ఉన్న అల్లుళ్ల నోట్లో శని మాదిరిగా కేంద్రంలో అన్ని ఉన్నప్పటికీ పిల్లలు సంఖ్య గణనీయంగా తగ్గటం కార్యకర్తలు, ఆయాలు లోపాలతో పాటు సూపర్వైజర్ పర్యవేక్షణ కూడా చెప్పుకోవచ్చు కొన్ని కేంద్రాల్లో పిల్లలు లేరు ఆయాలు కార్యకర్తలు మాత్రమే ఉంటారు. పలుసార్లు ఈ సెంటర్లను తనిఖీ చేయడం జరిగిందని అయినా కూడా మార్పు రాకపోతే వారిపై నివేదిక తయారు చేసి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పర్యవేక్షణ లోపాల్లో ఉన్న సూపర్వైజర్లపై చర్యలు తీసుకుంటామని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కే.మల్లేశ్వరి వివరణ ఇచ్చారు.

## 'బంగారు బాల్యం'పై అవగాహన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు బంగారు బాల్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పిల్లల శ్రేయస్సును పెంచే కార్యక్రమం అని, ప్రకాశం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఎ.తమీమ్ అన్సారియ నేతృత్వంలోని బంగారు బాల్యం చొరవ, పిల్లల సాధికారత మరియు వారి హక్కులను కాపాడటానికి అంకితమైన ఒక సాహసోపేతమైన మరియు పరివర్తనాత్మక లక్ష్యం అని, ఈ చొరవ పిల్లల హక్కులను కాపాడటానికి సమిష్టి ప్రయత్నంలో సమాజాలు, పాఠశాలలు, స్థానిక పాలనా వ్యవస్థలు, అధికారులను ఏకం చేస్తూ పిల్లలకు సురక్షితమైన, సహాయక వాతావరణాన్ని సృష్టిస్తుంది. అభివృద్ధి మరియు రక్షణ సంస్థలతో బలమైన సహకారం ద్వారా, అన్ని రంగాలలో పిల్లల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఈ కార్యక్రమం ద్వారా పిల్లలను చుట్టుముట్టే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు సూచిస్తారని, బాల్య వివాహాలను నిరోధించడం, బాలల అక్రమ రవాణాను నిరోధించడం, బాల కార్మికులను తగ్గించడం, పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం, పిల్లల ఆరోగ్యం, పోషకాహారంపై దృష్టి పెంచడం,బాలికలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య రక్షణఅక్షరాస్యత పెంపు బంగారు బాల్యం ముఖ్య లక్ష్యాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం హెడ్మాస్టర్ నాగభూషణరెడ్డి మాట్లాడుతూ పిల్లలను చుట్టుముట్టే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు సూచిస్తారని, ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ గృహాల దరఖాస్తుల అర్జీలు పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో నూతనంగా ఎన్టీఆర్ గృహ నిర్మాణ కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీలను మండల హౌసింగ్ ఏఈ సింగ్ శుక్రవారం సచివాలయంలో గృహాల అర్జీలను పరిశీలించారు. నూతన గృహాల కోసం ఈ గ్రామంలో ఇప్పటివరకు వచ్చిన అర్జీలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఇంకా గృహాలు కొట్టుకునే వాళ్లు అర్జీ రూపంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సందర్భంగా తెలిపారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇమాయిన్ పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య 105వ జయంతి



అద్దంకి, మేజర్‌న్యూస్: స్థానిక రోటరీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన పేరు మీదే మన అద్దంకిలో సంజీవ నగర్ ఏర్పాటు చేశారని అధ్యక్షులు వీరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీకృష్ణ, జాగర్లమూడి శివ కుమారి, నర్రా శ్రీలక్ష్మి ,కాకర్ల వెంకటేశ్వర్లు, బాచిన పూర్ణ చంద్రరావు, అలహరి హరి ప్రసాద్, గురుశేఖర్, పుట్టంరాజు తులసీదాసు, సందిరెడ్డి శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గురవమ్మను పరామర్శించిన టిడిపి నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్లపాడు ఎస్సీ కాలనీకి చెందిన కార్యకర్త గంగవరపు చిన్నబుల్లా, అతని పిన్ని గంగవరపు గురవమ్మ ఇరువురు పక్షవాతంతో మంచాలపాలవడంతో వారికి ముప్పాళ్లపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు నాయకులు దిరిశనం వెంకటేశ్వరరెడ్డి, పెరుమాళ్ళ బాలచెన్నయ్య, కోటపాటి శేషయ్య, కంచం గురుస్వామి, బొప్పరాజు అంకాళయ్య, కోలా సామీయేలు, గంగవరపు గుండయ్య, కోలా రామయ్య, పరిశపోగు కృష్ణఫర్ తదితరులు వారిని పరామర్శించి, ధైర్యం చెప్పి ఉడతాభక్తిగా వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : సీవిన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ యంతి కార్యక్రమం శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. తొలుత దివంగత సంజీవయ్య చిత్రపటానికి సాహిత్య సాంస్కృతిక కళారంగ ప్రతినిధులు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మిడసల మల్లికార్జునరావు, కనుమాల రాఘవులు మాట్లాడుతూ తన చివరి క్షణం వరకు బడుగు బలహీన వర్గాల కోసం, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కోసం పాటుపడిన దార్శనికుడు, దళిత జాతి ఆణిముత్యం, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్యని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగభైరవ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, శ్రీకృష్ణదేవరాయ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, విశ్రాంత ఆదాయపు పన్ను శాఖ అధికారి మెడబలిమి సాంబశివ రావు, వివిధ సాహిత్య సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, అంగలకుర్తి ప్రసాద్, కొప్పోలు వెంకటేశ్వర్లు, గుంటూరు సత్యనారాయణ, పెద్దిశెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగుల, వృద్ధాశ్రమం ప్రారంభోత్సవ వేడుకలు



పొదిలి మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వ ర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఫౌండర్ నరసింహారావు, రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి బ్రహ్మారెడ్డిల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ముందడుగు వేయడం జరిగింది దివ్యాంగుల మరియు వృద్ధాశ్రమం శు క్రవారం పొదిలి మండలం రాజీవ్ నగర్ కాలనీ లో నలుగురి వృద్ధులను చే ర్చుకొని కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమం ప్రారంభించా లని ఎన్నో సంవత్సరం నుండి అనుకుంటున్నానని హెూప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారి సహకారంతో ఈరోజు ఈ ఆశ్రమం తాను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ వృద్ధాశ్రమంలో చేరిన వారు కూడా ఎక్కడో దూరంగా ఆశ్రమాలు ఉన్నాయని పొదిలి ఆనుకొని రాజీవ్ నగర్ కాలనీలో మా కోసం ఆశ్రమం పెట్టడం చాలా సంతోషంగా ఉందని వారి అభిప్రాయం కూడా వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కోశాధికారి రాధా, శ్రీను, వెంకట్రావు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన జేడి శ్రీనివాసరావు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రైతుల భూములు రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పరిశీలించారు. శుక్రవారం అల్లూరు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రిజిస్టర్ చేసుకొనే వారికి 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తున్నట్లుగా మరియు 2025-26 నుండి పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ,వడ్డీలేని పంట రుణాలు,ఇన్ పుట్ సబ్సిడీ, ఇతర రాయితీ పథకాలు మొదలగునవి అన్నీ ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు అయిన రైతులకు మాత్రమే వర్తిస్తాయని కావున గ్రామంలోని ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రీను స్థానిక రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేయించుకోవాలనిసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి టివిజె మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు నాగలక్ష్మి, నాగరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఆశయం వృద్ధాశ్రమంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బీజేపీ అనుబంధ సంఘమైన భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లా బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్. సిద్దాంబీ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశయం వృద్ధాశ్రమం నిర్వాహకురాలు డాక్టర్ లీలారాణిని ఘనంగా సత్కరించడం జరిగింది. భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లా బాషా మాట్లాడుతూ ఆశయం వృద్ధాశ్రమం నిర్వాహకురాలు లీలారాణి చాలా కాలంగా వృద్ధులను తన ఆశయం వృద్ధాశ్రమంలో తన కన్న బిడ్డల్లా చూసుకుంటూ వారికి అందిస్తున్న సేవలకు ఈ జాతీయ మహిళా దినోత్సవం రోజున ఘనంగా సన్మానం చేయడం జరిగిందని అన్నారు. తనకు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఈ ఆశ్రమంలో షుమారు డెబ్బై ఎనభై ఏళ్ళు ఉన్న వృద్ధులను వారి కన్నతల్లిగా చూసుకోవడం ఎంతో సంతోషం ఉందని ఆమెకు తమ సహాయ, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళాను అన్ని రంగలలో చైతన్య వంతులు చేసి నారి శక్తిని పెంచాలని అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నారని ముఖ్యం గా గ్రామాల్లో మరుగుదొడ్లు కుడా లేని దశలో మహిళ్ళులుఇబ్బంది పడ్తున్నచూసి స్వచ్ఛ భరత్ కార్యక్రమం భాగంగా మరుగుదొడ్లు నిర్మిచ్చారని, మహిళ్లలకు పూర్తిస్థాయిలో రక్షణకూడా కల్పించ్చారన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని పలువురు వృద్ధులు పాల్గొన్నారు.

## రవాణా రంగాన్ని రక్షించుకుందాం




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రవాణా రంగాన్ని రక్షించుకొని కార్మిక హక్కులు కాపాడుకుందాం అని కార్మిక వర్గానికి ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ జిల్లా ప్రధానకార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తపట్నం మండలంలో ఆటో కార్మికుల సమావేశం జరిగింది. కొత్తపట్నం మోటుమాల, గుండమాల రూటు ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తోట బ్రహ్మయ్య అధ్యక్షత వహించి నడిపారు. సమావేశంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ రవాణా రంగాన్ని రక్షించాలని, కార్మిక హక్కులు కాపాడాలని మార్చి 24న చలో పార్లమెంటు కార్యక్రమంలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రవాణా కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని సమావేశంలో శ్రీనివాసులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు .ఇంకా ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్ సోమిరెడ్డి , ఆటో యూనియన్ నాయకులు బ్రహ్మయ్య, వీరాంజనేయులు, నాగరాజు, కొండలు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం బడ్జెట్లో రవాణా రంగానికి కేటాయింపు సంక్షేమ చట్టం వూసు లేనందున బస్టాండ్ సంటర్ లో నిరసన తెలిపారు.

## బాలలు హక్కులపై అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: బాలలు హక్కులు, అక్రమణ గురించి యంపి డిఓ కృష్ణమూర్తి అవగాహన కల్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో బంగారు బాల్యంపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీడీపీఓ భారతి, యం.ఈ.ఒలు రఘు రామయ్య, రమాదేవి, ఈ.ఒ.ఆర్.డి సుధాకర్, అంగనవాడి సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు ఈ సమీక్ష సమావేశంలో 0-6 పిల్లల ఆధార్ కార్డు అప్డేషన్, బాలల హక్కుల గురించి, బాలల అక్రమ రవాణా గురించి, అనాధ పిల్లల సంరక్షణ గురించి, ఇతర అంశాలపై చర్చించి తీర్మానించారు.

## భాష్యం స్కూల్లో చిన్నారులకు ఘనంగా గ్రాడ్యుకేషన్ డే వేడుకలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక రచ్చమిట్ట సెంటర్లోని భాష్యం స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐదో తరగతి నుంచి ఆరో తరగతికి మరియు యూకేజీ నుంచి ఒకటో తరగతికి వెళ్లేటటువంటి విద్యార్థిని విద్యార్థులకు విద్య మీద అవగాహన కలిగిస్తూ ప్రతి ఒక్కరికి వారి యొక్క బాధ్యతను వాళ్లకు తెలియచేస్తూ విద్య యొక్క ప్రాముఖ్యత తెలుపుతూ ఈ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ జయకృష్ణ తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్.గోగినేని భాస్కర్, డాక్టర్. గోగినేని పూజిత మాట్లాడుతూ పిల్లలకి విద్య పట్ల అవగాహన కల్పిస్తూ, వారు భవిష్యత్తులో విద్యా రంగంలో మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తూ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో చేసేటువంటి గ్రాడ్యుయేషన్ డేని ఇప్పుడే నిర్వహిస్తూ వాళ్లకి అవగాహన కల్పిస్తున్నందుకు భాష్యం మేనేజ్మెంట్ ని అభినందించారు. యూకేజీ మరియు ఐదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయం చేసినందుకు ప్రకాశం జోనల్ ఇంచార్జ్ శ్రీ కృష్ణ గణేష్ మరియు బ్రాంచ్ ఫాలో అప్ ఇన్ ఛార్జ్ ఆజాద్ హర్షం వ్యక్తం చేశారు.

## వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు సైకం రమణారెడ్డికి పితృ వియోగం



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: మండలంలోని నాగంపల్లి గ్రామంలో మండల యూత్ అధ్యక్షుడు సైకం రమణారెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి మృతి చెందాడు. ఈయన భౌతికకాయాన్ని కంభం మాజీ శాసనసభ్యులు ఉడు ముల శ్రీనివాస్‌రెడ్డి, చిన్నారికట్ల మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి సర్పంచ్ తాతిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఎంపిటిసి కొండ్రు వెంకటేశ్వర్లులు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఉన్నం శ్రీనువాసులు,మాజీ సర్పంచ్ తాతిరెడ్డి పెద్ద వెంకటరెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ ప్రధాన కార్యదర్శి తాతిరెడ్డి చలమారెడ్డి సోషల్ మీడియా కో కన్వీనర్ కోటపాటి బ్రహ్మ రెడ్డి, వెంకట్రావు నాగంపల్లి యూత్ నాయకులు వెలుగొండరెడ్డి పాపిరెడ్డి పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం నందు మాజీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదర సంజీవయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త,హెడ్ డాక్టర్ పి సంధ్యారాణి దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దామోదరం సంజీవయ్య మన ఆంధ్ర రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రి అని తెలిపారు. రాజకీయవేత్తగా శాసనసభాపక్ష నాయకుడిగా దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. దామోదరం సంజీవయ్య చేసిన సేవలు అందరికీ ఆదర్శప్రాయమని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త సస్యరక్షణ డాక్టర్ సిహెచ్ వరప్రసాదరావు, ప్రజలను శాస్త్రవేత్త డాక్టర్ హరిత, బోధ నేతల సిబ్బంది భరత్, టైం స్కేల్ సిబ్బంది పాల్గొని దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.